
# ప్రియురాలిపై పెట్రోల్ దాడి

05

- ఆమె మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందనే అనుమానం
- మహబూబాబాద్‌లో ఉన్మాది ఘాతుకం
- వివాహిత ప్రాణంమీదకు తెచ్చిన వివాహేతర సంబంధం

# నిందితుడు సిద్ధార్థరెడ్డి లొంగిపోవాలి

- నటి ప్రత్యూష మృతి కేసులో మలుపు
- 21 ఏళ్ల కేసు చరిత్రలో సుప్రీంకోర్టు కీలక తీర్పు



సంపుటి :02 | సంచిక :309 | పేజీలు :06 | www.aksharadarbar.com

అక్షర దర్బార్

Voice of the People

మంగళవారం 17, ఫిబ్రవరి 2026

వెల ₹5



మాజీ మంత్రి ఎర్రబెల్లి కంటతడి

తొర్రూర్ మున్సిపల్ ఎన్నికపై మాజీ మంత్రి ఆవేదన

02






# హస్తాన్ని వరించిన అదృష్టం

## కాంగ్రెస్ వశమైన జనగామ మున్సిపాలిటీ

- చైర్ పర్సన్ గా బాలమణి
- వైస్ చైర్మన్ గా పర్వతాలు
- డ్రా పద్ధతిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వినియోగించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

02



జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ తెలిపారు. సోమవారం 30 వార్డులకు సంబంధించి. ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం కాగా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక మంగళవారంకి వాయిదా పడింది. మున్సిపాలిటీ కార్యాలయం హాల్ లో మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియను పీఓ, ఆర్డీవో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా మారబోయిన పాండు ప్రతిపాదించగా పాము కుంట్ల ప్రసాద్ కుమార్ అభ్యర్థి బలపరిచారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున చైర్మన్ గా గోపగాని సుగుణకర్ ను ఉడుగుల కిష్టయ్య ప్రతిపాదించగా, గున్నగంటి వెన్నెల బలపరిచారు.

– అక్షరదర్బార్, జనగామ



# కాంగ్రెస్ 'తీన్'మార్

- ఉత్కంఠకు తెర.. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు పూర్తి
- తొర్రూర్, జనగామ, డోర్నకల్ పీఠాలు `హస్త`గతం

02

## మూడు బల్దియాల్లో కాంగ్రెస్ విజయకేతనం

- జనగామ, తొర్రూర్‌లో డ్రా పద్ధతి.. రెండు చైర్మన్ పదవులు కాంగ్రెస్ కే..
- జనగామ వైస్ చైర్మన్ పదవి మాత్రం బీఆర్ఎస్ మద్దతిచ్చిన కౌన్సిలర్ కైవసం
- డోర్నకల్‌లో సరాసరి కాంగ్రెస్ విజయం
- ఉమ్మడి వరంగల్ లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

ఎడతెగని ఉత్కంఠ ... చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహాలు.. అడుగడుగునా పోలీసుల పహారా.. సోమవారం తొర్రూర్, జనగామ, డోర్నకల్ లో వాయిదా పడిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మంగళవారం ఎట్టకేలకు పూర్తయ్యాయి. మూడు మున్సిపాలిటీలూ కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే చేరాయి. జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ దక్కించుకుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు లాటరీ తీశారు. లాటరీలో కాంగ్రెస్‌కు చెందిన చైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ రెండు మున్సిపాలిటీలూ హస్తగతమయ్యాయి. తొర్రూర్ వైస్ చైర్మన్ పదవి కాంగ్రెస్సే దక్కించుకోగా, జనగామలో మాత్రం వైస్ చైర్మన్ పదవి బీఆర్ ఎస్‌కు దక్కింది. డోర్నకల్ లో పరోక్ష పద్ధతిలోనే కాంగ్రెస్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్‌కు దక్కాయి. – అక్షరదర్బార్, వరంగల్






ప్రమాణ స్వీకారం చేస్తున్న తొర్రూరు, డోర్నకల్ మున్సిపల్ పాలకవర్గం

# కాంగ్రెస్ తీన్‌మార్

## తొర్రూర్, జనగామ, డోర్నకల్ పీఠాలు 'హస్త'గతం

- మూడు బల్దియాల్లో కాంగ్రెస్ విజయకేతనం
- ఉత్కంఠకు తెర.. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు పూర్తి
- జనగామ, తొర్రూర్‌లో డ్రా పద్ధతి.. రెండు చైర్మన్ పదవులు కాంగ్రెస్ కే..
- జనగామ వైస్ చైర్మన్ పదవి మాత్రం బీఆర్ఎస్ మద్దతిచ్చిన కౌన్సిలర్ కైవసం
- డోర్నకల్‌లో సరాసరి కాంగ్రెస్ విజయం
- ఉమ్మడి వరంగల్ లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**అక్షరదర్బార్, వరంగల్ :**

ఎడతెగని ఉత్కంఠ ... చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహాలు.. అడుగడుగునా పోలీసుల పహారా.. సోమవారం తొర్రూర్, జనగామ, డోర్నకల్ లో వాయిదా పడిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మంగళవారం ఎట్టకేలకు పూర్తయ్యాయి. మూడు మున్సిపాలిటీలూ కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే చేరాయి. జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ దక్కించుకుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు లాటరీ తీశారు. లాటరీలో కాంగ్రెస్‌కు చెందిన చైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ రెండు మున్సిపాలిటీలూ హస్తగతమయ్యాయి. తొర్రూర్ వైస్ చైర్మన్ పదవి కాంగ్రెస్సే దక్కించుకోగా, జనగామలో మాత్రం వైస్ చైర్మన్ పదవి బీఆర్ ఎస్‌కు దక్కింది. డోర్నకల్ లో పరోక్ష పద్ధతిలోనే కాంగ్రెస్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్‌కు దక్కాయి.

### - తొర్రూర్ చైర్మన్ గా శ్రావణ్

తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకున్నాయి. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యల ఎక్స్ అఫీషియో ఓట్లతో కలిసి కాంగ్రెస్ సంఖ్య తొమ్మిదికి పెరిగి రెండు పార్టీల బలాలు సమానమయ్యాయి. దీంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన సోమ రజనికి అవకాశం వచ్చింది.

### - జనగామ చైర్మన్ గా బాలామణి

జనగామలో 30 వార్డులకు బీఆర్ఎస్ 13 చోట్ల గెలుపొందగా ఇద్దరు స్వతంత్రులు మద్దతిచ్చారు. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎక్స్‌అఫీషియో ఓటు కలిగి ఉండటంతో బలం 16కు పెరిగింది. కాంగ్రెస్.. మిత్రపక్షమైన సీపీఎం(1)తో కలిపి 13 వార్డులను గెలుచుకుంది. ఇద్దరు స్వతంత్రులు మద్దతివ్వగా భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి ఎక్స్‌అఫీషియో ఓటుతో పార్టీ బలం 16కు చేరింది. దీంతో లాటరీ తీసి విజేతను నిర్ణయించారు. జనగామలో పోలీసు బందోబస్తు మధ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తమ పార్టీ వార్డ్ కౌన్సిలర్లతో మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారు. ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహించగా మళ్లీ సమాన ఓట్లు వచ్చాయి. చైర్మన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక కోసం డ్రా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి కడకంచి బాలామణి ని అదృష్టం వరించి చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్ పర్సన్ గా బీఆర్ఎస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి భూష పర్వతాలు డ్రా పద్ధతిలో ఎన్నికయ్యారు.

### - డోర్నకల్ చైర్మన్ గా రాజకుమారి

డోర్నకల్ మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. సోమవారం అక్కడ కోరం లేకపోవడంతో ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. దీంతో నేడు నిర్వహించారు. మొత్తం 15 వార్డులకు కాంగ్రెస్ 11 చోట్ల గెలుపొందింది. మంగళవారం జరిగిన ఎన్నికలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా కొండేటి రాజకుమారి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా మాదా లావణ్య ఎన్నికయ్యారు.

### - మొత్తం 12 స్థానాలు కాంగ్రెస్ కైవసం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సోమవారం నిర్వహించిన తొమ్మిది మున్సిపాలిటీలతో మంగళవారం నిర్వహించిన మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు చైర్మన్లుగా ఎన్నికై క్లీన్ స్వీప్ చేశారు. హంగ్ ఏర్పడ్డ కేసముద్రం, వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే ఆర్. నాగరాజు ఎక్స్ అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ దక్కించుకోగా, హంగ్ ఏర్పడ్డ జనగామ మున్సిపాలిటీలో లక్కీ డ్రా రూపంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇక తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ కంటే రెండు కౌన్సిలర్ పదవులు అధికంగా ఉన్నప్పటికీ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓట్లతో సమం చేసి, అక్కడ కూడా డ్రా నిర్వహించడంతో అదృష్టం కాంగ్రెస్ నే వరించింది.

# హస్తాన్ని వరించిన అదృష్టం

- కాంగ్రెస్ వశమైన జనగామ మున్సిపాలిటీ
- చైర్ పర్సన్ గా బాలమణి, వైస్ చైర్మన్ గా పర్వతాలు.. డ్రా పద్ధతిన ఎన్నిక
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వినియోగించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

అక్షరదర్బార్, జనగామ : జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ తెలిపారు. సోమవారం 30 వార్డులకు సంబందించి. ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం కాగా చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక మంగళవారంకి వాయిదా పడింది. మున్సిపాలిటీ కార్యాలయం హాల్ లో మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియను పీఓ, ఆర్డీవో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా మారబోయిన పాండు ప్రతిపాదించగా పాముకుంట్ల ప్రసాద్ కుమార్ అభ్యర్థి బలపరిచారు. బీఆర్ఎస్ పార్టీ తరపున చైర్మన్ గా గోపగాని సుగుణకర్ ను ఉడుగుల కిష్టయ్య ప్రతిపాదించగా, గున్నగంటి వెన్నెల బలపరిచారు.

### - సరి సమానం

చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికకు చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా ఆర్డీవో కోరగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది సభ్యులు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, ఒక సీపీఐ పార్టీ అభ్యర్తి, ఎక్స్ అఫీషియో కింద భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి చేతులెత్తగా..16 మంది సభ్యులు అయ్యారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన 13 మంది సభ్యులు, స్వతంత్ర అభ్యర్థులు –2, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏక్స్ అఫీషియల్ కింద చేతులెత్తగా 16 మంది సభ్యులు అయ్యారు. రెండు పార్టీలకు సరి సమానంగా వచ్చాయి.




ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్ పర్సన్ బాలమణి, వైస్ చైర్మన్ పర్వతాలు

### - డ్రా పద్ధతిన ఎన్నిక

ఎన్నికల నియమ నిబంధనలు మేరకు ఇరుపార్టీల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా కాంగ్రెస్ పార్టీ కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా పర్వతాలు భూష ఎన్నికయ్యారు. వీరిని జనగామ మున్సిపాలిటీ చైర్పర్సన్ గా, వైస్ చైర్మన్ గా ప్రకటించి, వారిచే పీఓ, ఆర్డీఓ గోపీరాం ప్రమాణ స్వీకారం చేయించి, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి కంటతడి

- బీఆర్ఎస్ కి మెజారిటీ ఉన్నా.. కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ
- ఇలాంటి రాజకీయాలు ఎన్నడూ చూడలేదని ఆవేదన
- ఇట్లయితే రాజకీయాలు చేయలేమని భావోద్వేగం



అక్షరదర్బార్, తొర్రూర్ : తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మాకు సంపూర్ణ మద్దతు ఇచ్చారు.. 16 కౌన్సిలర్లకుగాను 9 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు. అయితే పదవీకాంక్షతో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం అండతో అక్రమంగా ఎక్స్ అఫీషియో ఓట్ల పేరుతో దొడ్డి దారిలో మోసపూరితంగా వ్యవహరించి అప్రజాస్వామిక పద్ధతిలో తొర్రూరు మున్సిపాలిటీ పీఠాన్ని డ్రా పేరుతో దక్కించుకుంది అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. తొర్రూర్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భావోద్వేగానికి గురయ్యారు. తన 45 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని, ఇట్లైతే ఇక రాజకీయాలు చేయలేమంటూ కన్నీరు పెట్టుకున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ ఇంత నీచంగా పదవుల కోసం దిగజారడం దారుణమన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో అంతకుముందు సర్పంచ్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో ప్రజలు తనకు మద్దతుగా నిలిచారని, అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో ఓట్ల శాతం బాగా పెరిగిందని, సీట్లు కూడా తాము అధికారం చేపట్టే విధంగా వచ్చాయని, అయితే అక్రమంగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నేతలు ప్రజలు తమకు కట్టబెట్టిన అధికారాన్ని లాక్కున్నారని విమర్శించారు. పోలీసులను భారీగా మోహరించి, తమను కదలకుండా చేసి, కేవలం వారికి అనుకూలంగా ఉన్న ఎంపీ ఎమ్మెల్యేల ఓట్లను వేయించుకోవడం పరమ దుర్మార్గమన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య వరంగల్ నగరంలో ఎక్స్ అఫీషియో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పేరు నమోదు చేసుకున్నప్పటికీ, తొర్రూర్ లో రెండోసారి ఓటు వేయడానికి దరఖాస్తు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా ఇలాంటి అప్రజాస్వామ్య పద్ధతులను, దౌర్జన్యాన్ని చూడలేదన్నారు. తనను నమ్మిన పార్టీ శ్రేణులకు, వేలాదిమంది కార్యకర్తలకు ఏం చెప్పుకోవాలి అంటూ గద్గద స్వరంతో ఎర్రబెల్లి కన్నీరు పెట్టుకున్నారు. పోలీసులు కూడా ఇలాంటి చర్యలకు సహకరించకూడదని కోరారు..

# ఘనంగా కేసీఆర్ బర్త్ డే వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- పలుచోట్ల రోగులకు పండ్లు పంపిణీ
- బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో రక్తదానం

అక్షరదర్బార్, పరకాల: కేసీఆర్ బర్త్ డే వేడుకలను మంగళ వారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పరకాల బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పడిదెల దీప్తి రాకేష్ రావు, రేగురి కరుణ విజయ పాల్ రెడ్డి ,దుబాసి వెంకటస్వామి,బొచ్చు శ్యామల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో..

అక్షరదర్బార్, నడికూడ: నడికూడ మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నందికొండ జయపాల్ రెడ్డి, విద్యార్థి విభాగ జిల్లా కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, మాజీ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి, రావుల కిషన్,గోనెల్ శరత్ పాల్గొన్నారు.

## వరికోల్ లో..

వరికోల్ గ్రామంలో సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నడికూడ మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, ఉపసర్పంచ్ భుజంగా రావు, బీఆర్ఎస్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యూత్ రక్తదానం

కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రత్న రామకృష్ణ, మంద నరేష్, మేకల వినయ్ రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 17న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు

## దుగ్గొండిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుఖినే రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ శానబోయిన రాజుకుమార్ కాట్ల భద్రయ్య కంచరకుంట్ల శ్రీనివాస్ గుండెకారి రంగారావు దుగ్గొండి సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ పోనకల్ సర్పంచ్ వెంకన్న మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్,సింగతి కార్తీక్ ,కందిపెల్లి శంకర్ పాల్గొన్నారు

## శాయంపేటలో..

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వేడుకలలో మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, కర్ర ఆదిరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మారపల్లి నందం, గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, గాదె రాజేందర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్ కుమార్, సవాసి రమేష్, రాంపురి సంజీవరావు,దూదిపాల తిరుపతిరెడ్డి, సూరం మాధవరెడ్డి,రమణారెడ్డి పోతు,



ములుగు జిల్లా కేంద్రంలో..

కొమ్ముల శివ, దైనంపల్లి కరుణ్ బాబు,జంగా సమ్మయ్య, బండ నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, పల్లెబోయిన రామరాజు, ఎస్.కె గౌస్, వైద్యుల సాంబరెడ్డి, పొడిచెట్టి గణేష్, నాగరాజు, శివ, తుడుం రాజు, గజ్జి రాజు, గజ్జి రమేష్, రామరాజు, పోతుగంటి సుభాష్, బండ రజనీకర్ రెడ్డి, గంగుల ఇంద్రసేనారెడ్డి, కోడిమల మహేందర్, వైద్యుల తిరుపతిరెడ్డి, ఎన్.అశోక్, ఇమ్మడిశెట్టి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలో..

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి : మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్న ములుగును జిల్లా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి దొడ్డిపెల్లి రఘుపతి ఆకుతోట చంద్రమౌళి కాకీ పురుషోత్తం, బేతి సతీష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు, గోనెల భారత్, రేసోజు పద్మ ,వేణుచారి ,బైకని అనూష సాగర్ సర్పంచులు భూక్యా అమర్ సింగ్ రమేష్, ఉప సర్పంచ్ అన్న తిరుపతి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గరిగ రఘు ముంజల బిక్షపతి కొల్ల వెంకన్న పైడిమల్ల భాస్కర్ మాదం సాగర్ నాజర్ ఖాన్ ఎండి అంకుస్ ఎండి యూనిస్ బిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జి కొనుకటి ప్రశాంత్ కొమరం సిద్దు రాజేష్ కుమార్ పాడియా చంటి శివ కిషోర్ పాల్గొన్నారు. చేస్తున్నట్లు వారు తెలిపారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..

అక్షర దర్బార్, భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా


పరకాలలో రక్త దానం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ సభ్యులు

కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళ వారం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లిలో..

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సదయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి. నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి దేవనూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



దుగ్గొండిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


మొగుళ్ళపల్లిలో..


శాయంపేటలో..


వరికోల్ గ్రామంలో స్వీట్ల పంపిణీ


నడికూడ మండల కేంద్రంలో..


పరకాల పట్టణంలో..


భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..


వెంకటాపూర్ లో..

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

- బాల్య వివాహాల నిర్మూలించాలి
- గ్రామాలకు రూ.500 కోట్ల నిధులు
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి : గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ములుగు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి, గోవిందరావుపేట మండలాల సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్మీ కంపోస్ట్ తయారీ, తడి–పొడి చెత్త నిర్వహణ స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సర్పంచులు పాలకులుగా కాక సేవకులుగా ప్రజలకు సేవ చేయాలన్నారు. నూతన సర్పంచులకు పంచాయతీరాజ్ చట్టంపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. గ్రామాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను అందరికీ ఉపయోగపడే అభివృద్ధి పనులకు వినియోగించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో కార్మికుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల నిర్వహణకు సుమారు రూ.500 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే బాల్య వివాహాల నిర్మూలన, అత్యంత పేద కుటుంబాల గుర్తింపు, మహిళా సంఘాల ప్రోత్సాహం, గ్రామాభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు సర్పంచులు ముందుండాలని అన్నారు. శిక్షణ తరగతుల ద్వారా సర్పంచుల విధులు, బాధ్యతలపై ఐదు రోజుల పాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, డీపీవో తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు గౌడ సంఘం సన్మానం

అక్షర దర్బార్, భూపాలపల్లి: తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే వారికి పదవులు దక్కడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి నర్సింగం గౌడ్, గౌర వ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, కంకటి రాజ వీరు గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, గైని ఎల్లగౌడ్, సదానందం గౌడ్, జగన్ గౌడ్, రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, చిర్రా అశోక్ గౌడ్, గ కునూరు భిక్షపతి గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.



## కౌన్సిలర్ ను సన్మానించిన జమాలే బహర్ దర్గా కమిటీ

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ అయుబ్ ఖాన్‌ను సోమవారం జమాలే బహర్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అయుబ్ ఖాన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. ముస్లిం మైనారిటీకి టికెట్ ఇచ్చి గెలిపించడంలో సహకరించిన నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జామా మసీదు కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, 17వ వార్డు ప్రజలకు దర్గా కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్‌గా గెలుపొందిన అయుబ్ ఖాన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాలే బహర్ దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అహ్మద్‌తో పాటు ముర్షద్, హాజీ పాషా, ఖలీల్, జలీల్, రషీద్, యాకుబ్, జాహేద్, ఖాదర్ ముస్తఫా, మౌలానా షాహిద్ రజా, రాయన్ రజా ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివి

- జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్
- ఘనంగా 287వ జయంతి వేడుకలు



అక్షర దర్బార్, నర్సంపేట : బంజారా జాతి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవలాల్ మహరాజ్ చేసిన సేవలు మరువలేనివని జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్ పేర్కొన్నారు. సేవలాల్ మహరాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామ పంచాయతీ శివారు లక్ష్మి తండాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగ్ బండారో కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతిలో వైభవంగా నిర్వహించారు. సేవలాల్ మహరాజ్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అజ్మీర యాకుబ్ మహరాజ్ మాట్లాడుతూ, సేవలాల్ మహరాజ్ బోధనలు సమాజంలో ఐక్యత, సేవాభావం, నీతి నియమాలను పెంపొందించాయని అన్నారు. ఆధునిక ప్రభావాలతో బంజారా సంప్రదాయాలు వెనుకబడుతున్నాయని, వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బంజారా జాతి విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా చాటేందుకు మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బంజారా మహిళలు సాంప్రదాయ వేషధారణలో భజనలు, నృత్యాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: నూతన సాంకేతిక పరిజ్ఞానం (సీఈఐఆర్) తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండలంలో గత కొద్ది నెలలుగా అనేక మంది ప్రజలు వేర్వేరుచోట్ల తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈమేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఎవరికి వారు తమ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేశారు. వేర్వేరుగా కేసులు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటింటీ రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయినా సెల్‌ఫోన్లను వెతికి పట్టుకుని బాధితులకు అప్పగించారు. ఫోన్ పోగొట్టుకున్న ఇసిపేట గ్రామానికి చెందిన ఉల్వపాటి శ్రీనుకు మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ బోరగాల అశోక్ స్వయంగా అందజేశారు.

# మోడీ వాణిజ్య ఒప్పందాలతో రైతులు దివాలా



- ఏఐకేఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి
- ప్రొఫెసర్ వినాయక రెడ్డి, కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ కే. వీరస్వామి

అక్షర దర్బార్, వరంగల్ : పాలకుల రైతు వ్యతిరేక, వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతాంగ ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని, మే 12, 13, 14 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ రైతు మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టీఎస్‌డీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. వీరస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రైతు మహాసభల జయప్రదానికై ఆహ్వాన సంఘం సమావేశం వరంగల్ చారుబౌలిలోని నోబుల్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల పేరుతో దేశీయ రైతులను దివాలా తీయించి, కార్పొరేట్ పెట్టుబడుదారులు మరియు అమెరికన్ సామ్రాజ్యవాద శక్తులకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. దేశ జనాభాలో సుమారు 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి కేవలం మూడు శాతం మాత్రమే నిధులు కేటాయించడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. మహాసభలను విజయవంతం చేయడానికి రైతు శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజానికం సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఐకేఎఫ్ జాతీయ నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ గాదగోని రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్యతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీసెట్ హాల్ టిక్కెట్లు విడుదల

**- మహబూబాబాద్ జిల్లాలో 14 కేంద్రాల ఏర్పాటు**

అక్షర దర్బార్ , మహబూబాబాద్: తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (TG CET-2026) హాల్ టిక్కెట్లు విడుదలైనట్లు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి జి. జయశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించే ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాల్లో 5,352 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ వరకు వెబ్‌సైట్ ద్వారా హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, ఎగ్జామ్ ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## లక్ష్మారెడ్డిపల్లిలో ఘోరం

- వృద్ధురాలిపై దాడి చేసిన దుండగుడు
- రెండు తులాల పుస్తెలతాడు అపహరణ

అక్షరదర్బార్, గణపురం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న గుర్తుతెలియని దుండగుడు, ఆమెపై దాడి చేసి మెడలోని సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. బాధితురాలు తన నివాసంలో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఒక్కసారిగా లోపలికి ప్రవేశించాడు. వృద్ధురాలు తేరుకునే లోపే ఆమెపై భౌతిక దాడికి దిగి, నోరు నొక్కేసి మెడలోని రెండు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా తెంచుకున్నాడు. వృద్ధురాలు ప్రతిఘటించే ప్రయత్నం చేసినప్పటికీ, దుండగుడు ఆమెను నెట్టివేసి అక్కడి నుండి పరారయ్యాడు. గణపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పంచాయతీలకు రూ.250 కోట్లు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలోని పంచాయతీల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల నిర్వహణ కోసం రూ.250 కోట్లను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయి. స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా రెండో విడత కింద 387 కోట్ల రూపాయలను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసిన నిధులు వీటికి అదనం కానున్నాయి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఈ మొత్తాన్ని ఖర్చు చేయాలని అధికారులు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదల వంటి పనులకు నిధులు వెచ్చించనున్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల మరమ్మతులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడానికి పంచాయతీలకు వెసులుబాటు కలిగింది. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రాష్ట్రానికి రావాల్సిన సుమారు 3000 కోట్ల కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. ఈ నిధులు విడతల వారీగా అందుతాయని అధికారులు భావిస్తున్నారు. నిధుల విడుదల పట్ల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రియురాలిపై పెట్రోల్ దాడి

- ఆమె మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందనే అనుమానం
- మహబూబాబాద్ లో ఉన్మాది ఘాతుకం
- వివాహిత ప్రాణంమీదకు తెచ్చిన వివాహేతర సంబంధం



అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్‌లో మంగళవారం సాయంత్రం దారుణం జరిగింది. వివాహేతర సంబంధం చివరకు ప్రాణాల మీదికి తెచ్చింది. కురవి మండలం మోదుగుల గూడెం గ్రామానికి చెందిన కుంట అంజయ్య ఈ దారుణానికి ఒడిగట్టాడు. అంజయ్య మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ సమీపంలో పాల వ్యాపారం చేస్తున్నాడు. అతనికి బానోత్ పద్మ అనే వివాహితతో పరిచయం ఏర్పడింది. గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య సంబంధం కొనసాగుతోంది. అయితే పద్మ మరొక వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందని అంజయ్య అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. పద్మ తనకు దక్కకపోతే ఎవరికీ దక్కకూడదనే మొండి వైఖరితో ఆమెను అంతమొందించాలని అంజయ్య నిశ్చయించుకున్నాడు. పద్మ ప్రగతి నగర్‌లోని తన తల్లి నివాసంలో ఉందని తెలుసుకుని పథకం ప్రకారం పెట్రోల్ బాటిల్‌తో అక్కడికి వెళ్లాడు. అంజయ్య ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడ్డాడు. పద్మపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. వెంటనే తనపై కూడా పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. బాధితుల కేకలు విని స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి పంపించారు. అంజయ్యకు ముగ్గురు సంతానం ఉన్నారు. పద్మకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం అనుమానంతో చేసిన ఈ పని రెండు కుటుంబాల్లో తీరని వేదన నింపింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దారుణంతో ప్రగతి నగర్ వాసులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

## జేఈఈ మెయిన్ ఫలితాల్లో నాగేశ్వర్ రావు ట్యూషన్స్ ప్రభంజనం

- త్రినగరిలో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు



అక్షరదర్బార్, హనుమకొండ: హన్మకొండలోని నాగేశ్వర్ రావు ట్యూషన్ సెంటర్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభను కనబరిచారు. మంగళవారం నాగేశ్వర్ రావు ట్యూషన్స్ డైరెక్టర్లు శివనాగేశ్వర్ రావు, నరసింహారావు మాట్లాడుతూ.. విద్యార్థుల శ్రమ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. ఎం రామ్ చరణ్ 99.8%, జి దినేష్ 99.718%, వై సాత్విక 99.65%, పి సహస రెడ్డి 99.50%, బి అభిజిత్ 98.44% సాధించారని తెలిపారు. ప్రణాళిక బద్ధమైన బోధన, నిరంతర మూల్యాంకనంతో ర్యాంకులు వచ్చాయని తెలిపారు. సంస్థలో అందించిన ప్రణాళికాబద్ధమైన బోధన, ప్రతిరోజూ నిర్వహించిన గ్రాండ్ టెస్టులు, వ్యక్తిగత శ్రద్ధ, నిరంతర మానిటరింగ్ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

## చైర్మన్ సునీల్ కు సోదా దంపతుల సన్మానం



అక్షర దర్బార్,పరకాల: పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్‌ను పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ దంపతులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హనుమకొండలోని సోదా అనిత రామకృష్ణ దంపతుల నివాసానికి వెళ్లిన సునీల్ కుమార్‌ను వారు ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ ఉన్నారు.

### రాజేందర్ రెడ్డి సన్మానం

పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్‌ను మంగళవారం పరకాల పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్న జితేందర్ గౌడ్, రాజేందర్, రఘు తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తొలి రోజే 11 పతకాలు

- రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు

అక్షరదర్బార్, హనుమకొండ: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం ప్రారంభమైన నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ క్రీడాకారులు తొలి రోజు గతంలో ఎన్నడూ లేనివిధంగా సత్తా చాటారు. తొలిరోజు వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు మొత్తం 11 పతకాలను సాధించారు. ఇందులో ఒక గోల్డ్ మెడల్, ఐదు సిల్వర్ మెడల్స్, నాలుగు బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. పతకాలు సాధించిన వారిలో ఆర్మ్‌డ్ విభాగం పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ గుగులోత్ మౌనిక పది కిలోమీటర్ల పరుగు పందెంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తొలి స్వర్ణ పతకాన్ని అందించగా, ఆర్మ్‌డ్ రెజ్లింగ్‌లో హెడ్ కానిస్టేబుల్ సుజాత, మహిళా కానిస్టేబుళ్ళు రమ్య, ఎం కళ్యాణి, ఫ్రీ రెజ్లింగ్ విభాగంలో కానిస్టేబుల్ కొండా నవీన్, జావిలిన్ త్రోలో మహిళా కానిస్టేబుల్ యం.లత సిల్వర్ మెడల్స్ గెలుచుకోగా, 40కిలోమీటర్ల సైక్లింగ్‌లో ఎస్.ఐ సాయి దివ్య, ఆర్మ్‌డ్ రెజ్లింగ్‌లో మహిళా కానిస్టేబుల్ ఎన్ మౌనిక,1500 మీటర్లలో మహిళా కానిస్టేబుల్ ఎస్ రవళి, కానిస్టేబుల్ రోమన్ రెజ్లింగ్‌లో కానిస్టేబుల్ ఎ సతీష్‌తో పాటు, 4 x 400 మీటర్ల రిలే పరుగులో మహిళా కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ ఎన్ సుజాత, ఎస్ రవళి, జి మౌనిక, జె పావని బృందం ఒక కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా తొలిరోజునే పదుల్లో పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలుపుతూ రాబోవు రోజుల్లో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు.

## నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

- పరకాల, నడికూడ మండలాల అధ్యక్షులుగా ముల్కనూరి రాములు, రవి

అక్షర దర్బార్,పరకాల: నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పరకాల, నడికూడ మండలాల కమిటీ ఎన్నికలు పరకాల ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పరకాల మండల కమిటీ అధ్యక్షుడిగా ముల్కనూరి రాములు, ప్రధాన కార్యదర్శిగా చెన్న మహేందర్, నడికూడ మండల కమిటీ అధ్యక్షులుగా వరికోల్ రవి కురిమిండ్ల, ప్రధాన కార్యదర్శిగా చెన్న సాంబయ్య, రెండు మండలాలకు ఉమ్మడి కోశాధికారిగా ముల్కనూరి రఘుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు మండలాలకు కార్యవర్గ సభ్యులుగా నాగవెల్లి నరేష్, చిక్కుల ప్రశాంత్, ఓదెల స్వామి, తూముల విజయ్, నాగవెల్లి ఎల్లన్న, చెన్న సంజయ్ కుమార్, ముల్కనూరి రాజ్ కుమార్ , చెన్న రాజేష్, మాచర్ల రాజు, చెన్న సుదర్శన్ ను నియమించారు.

## టెన్త్ లో వంద శాతం లక్ష్యం!

- గిరిజన పాఠశాలల హెచ్ఎంలు, హెచ్‌డబ్ల్యూఓలకు డీడీ ఆదేశం
- మెనూలో నిర్లక్ష్యం వద్దు.. నాణ్యమైన భోజనం అందించాలి

అక్షర దర్బార్ , మహబూబాబాద్: ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) దేశీరామ్ నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నాయకుల ఆశయం పాఠశాలలో హెడ్ మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ.. విద్యార్థుల ఫలితాల విషయంలో రాజీ పడకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏటీడీఓలు భాస్కర్, ఉపేందర్, ఏసీఎంఓ రాములు, డీవైఈఓ సారయ్య, జీసీడీఓ విజయ, ఎస్ఓ కొమ్మలు, డీఆర్పీ శ్రీకాంత్, అకౌంటెంట్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915